తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం, 25 మే 2024 | పేజీల్-12

# మల్లారెడ్డి చెరలో చెరువు శిఖం భూములు!

## అక్రమంగాకట్టిన గోడలు కూల్చివేత
## ఆరోపణలు రావడంతో అధికారుల చర్య





**మేడ్చల్,మే24:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కి మరో షాక్తగిలింది. షామీర్ పేట్ మండలంలోని బొమ్రాసిపేట్ పెద్ద చెరువు శిఖం భూముల్లో నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. చెరువు ఎఫ్టీఎల్లో అక్రమ నిర్మాణాలు చేశారంటూ మల్లారెడ్డిపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో జేసీబీల సాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అలాగే పెద్ద చెరువును ఆక్రమించి నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను కూల్చివేశారు. కాగా నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలో సర్వేనంబరు 82, 83లలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య నెలకొన్న భూ వివాదం తెలిసిందే. అయితే రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్రెడ్డి

మిగతా 2లో..




# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా!

## 14 అంతస్థులు కడితే తప్పేంటి?

- కాంగ్రెస్ రావడంతో నిలిచిపోయిన నిర్మాణాలు
- కోటమిరెడ్డి వ్యాఖ్యలపై హరీశ్రావు ఆగ్రహం
- బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అన్ని అబద్ధాలే
- కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్గేర్లో నడుస్తుంది

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్రావు విమర్శలు**

**హైదరాబాద్,మే24:** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా

మిగతా 2లో..

## కాంగ్రెస్ మయాంలో
# పరాయి పాలన

- సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు
- ప్రతిదీ ఢిల్లీ ఆదేశాలమేరకు చేయాల్సిందే

**మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**



**సూర్యాపేట,మే24:** జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు.

మిగతా 2లో..

## ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

### జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్,మే24:** తెలంగాణలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల పక్రియ జరగనుంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన ప్రవేశాల కమిటీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు..

మిగతా 2లో..

## పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..

**హైదరాబాద్,మే24:** తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో 2024 %–% 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ పాలిటెక్నిక్ కాలేజిలలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం నాడు పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా కేంద్రాలలోకి అభ్యర్థులను ప్రవేశం కలిపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250 కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు.

మిగతా 2లో..


# హైదరాబాద్లో కిడ్నీ రాకెట్

## కేరళ యువకుడి మృతితో రట్టు

### సూత్రధాని ప్రైవేట్ డాక్టర్గా గుర్తింపు

**హైదరాబాద్,మే24:** నగరంలో మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది. కేరళకు చెందిన యువకుడి మృతితో ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కీలక సూత్రధారి హైదరాబాద్కుచెందిన వైద్యుడిగా గుర్తించారు. కొంతకాలంగా పేదలకు డబ్బు ఆశ చూపి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేస్తూ దందా సాగిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకుడు మృతిచెందడంతో ఈ వ్యవహారం బయటకొచ్చింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి

మిగతా 2లో..



# మల్లారెడ్డి చెరలో చెరువు శిఖం భూములు!

మొదటిపేజీ తరువాయి..

వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతున్నారు. కాగా నాలుగు రోజుల క్రితం సర్వే నెం.82లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడుకు.. మరో 15మంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమిని కొనుగోలు చేశామని, కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15మంది పేర్కొంటున్నారు. అయితే ఆ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయి-ంతే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని పోలీసులకు 15మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ భూముల వివాదం ఇంకా కొనసాగుతోంది. ఈ విషయంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మల్లారెడ్డి బాధితులు సమావేశం నిర్వహించారు. మరోసారి మల్లారెడ్డిపై బాధితులు సంచలన ఆరోపణలు చేశారు. పూలు, పాలు అమ్మడే కాదు... మల్లారెడ్డి భూ కబ్జాలు కూడా చేస్తున్నాడు. పేట్ బషీరాబాద్‌లోని 82 సర్వే నంబర్‌లో ఎకరం 29 గుంటల కన్నా.. ఎక్కువ ఉంటే మీకు సారీ చెప్పి రాజకీయాల నుంచి వెళ్లిపోతానని మల్లారెడ్డి చెప్పాడని... కానీ మమ్ముల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. రెవెన్యూశాఖ అధికారులు ఆదివారం చేసిన సర్వేలో 82 సర్వే నంబర్‌లో మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలతో పాటు.. మాకు చెందిన 33 గుంటలు అందులో కలిసిపోయింది. మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలు వదిలేసి.. మా 33 గుంటలను మాకు పొజిషన్ ఇప్పించాలి. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ముందే ఈ సర్వే జరిగింది. మల్లారెడ్డి మాట మీద నిలబడాలి' అని బాధితులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ మయాంలో పరాయి పాలన

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్

మొదటిపేజీ తరువాయి..

దర్యాప్తు ముమ్మరం చేశారు. కేరళలో ఓ యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి ఈ మధ్యనే కిడ్నీ మార్పిడి చేయించుకున్నాడని, అందుకు దళారులు రూ.20లక్షలు ఆశ చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సబిన్ అనే దళారిని కోచి ఇంటర్నేషనల్ ఎయిర్-పోర్టులో అదుపులోకి తీసుకుని విచారించారు. కీలక సూత్రధారులు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్, మరో ముగ్గురు కలిసి దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. యువకుడిని ఇరాన్ తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేశారని, రూ.20లక్షలు ఇస్తామని చెప్పి రూ.6లక్షలే ఇచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా కేరళ పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40మంది యువకులను ఇరాన్ దేశం తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువమంది పేదలే ఉన్నట్లు వారు తెలిపారు. నగరానికి చెందిన ఒక వైద్యుడితోపాటు మరో ఇద్దరు దళారుల కోసం కేరళ పోలీసులు వెతుకుతున్నారు. కేరళలోని ఎర్నాకులం కేంద్రంగా వ్యవహారం నడుపుతున్నారని, పేదలను టా÷-గ్గ÷ట్ చేసుకుని నగదు ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని కేరళ పోలీసులు పేర్కొన్నారు



# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా!

మొదటిపేజీ తరువాయి..

ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాలుగు నెలలోనే కాంగ్రెస్ మోసం బయట పడింది మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ.. బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అన్ని అబద్ధాలే అన్నారు. కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో కరెంటు 24 గంటలు ఇస్తే.. ఇప్పుడు 14గంటలు మాత్రమే వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం రూ.100కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ రూ.100 రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. అబద్ధాలు, మోసాలు, ఉన్న పథకాలు ఊదరగొట్టటం తప్పా.. కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు.తమ్మినేని వీరభద్రం తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపడం ముదిగొండ అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందని బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ అన్నారు. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న.. ఏ రోజైన పేద విద్యార్థుల కోసం మాట్లాడలేదన్నారు. 56 కేసులున్న తీన్మార్ మల్లన్న పట్టభద్రులగా ఎన్నుకుంటారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండరు లేదు.. తనను గెలిపిస్తే నిరుద్యోగుల, ఉద్యోగుల పట్ల ప్రశ్నించే గోతుకకై పోరాడుతా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 46 ఎందుకు రద్దు చేయడం లేదని.. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే నా జీతంతో పేద విద్యార్థుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు.

# ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

కౌన్సెలింగ్ పక్రియ ప్రారంభానికి ముందే ఎస్-ఎస్‌సీ, ఇంటర్ మార్కుల మెమోలు, టీసీ, ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారం కోసం టీజీఈఏపీసెట్ వెబ్‌సైట్‌ని సందర్శించాలని తెలిపింది. జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల పక్రియ ప్రారంభం. జూన్ 30 నుంచి మొదటి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 12న మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. జూలై 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్. జులై 24న ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు. జులై 30 నుంచి ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్. ఆగస్టు 5న తుది విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. ఇంటర్నల్ స్లైడింగ్ ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయం. ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ పక్రియ. ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు. ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని ప్రకటించింది.

# పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఈ పాలీసెట్‌ను నిర్వహించింది. ఇక నేడు జరిగిన పరిక్షలో మొత్తం 92,808 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా.. 82809 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. మొత్తంగా 89.23% మంది పరికాశాలకు హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఇక పాలిసెట్ కౌన్సెలింగ్ సంబంధించి కూడా షెడ్యూల్ విడుదలైంది. ఈ కౌన్సెలింగ్ మొత్తం రెండు విడుతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. జూన్ 20న పాలిసెట్ కౌన్సెలింగ్ మొదలు కానుంది. జూన్ 22న తొలి విడత వెబ్ ఆప్షన్లు, అలాగే జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇక జులై 7న రెండో విడత కౌన్సెలింగ్ మొదలు కానుంది. జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, అందుకు సంబంధించి జులై 13న రెండో విడత సీట్ల కేటాయింపు జరగనుంది. ఇంటర్నల్ స్లైడింగ్ పక్రియను కన్వీనర్ ద్వారా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. జులై 21 నుండి ఇంటర్నల్ స్లైడింగ్ కి అవకాశమిచ్చారు. అందుకు సంబంధించి జులై 24న సీట్లను కేటాయిస్తారు. జులై 23న స్పాట్ అడ్మిషన్ సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేస్తారు.

# దేశాభివృద్ధికి పాటుపడే వారికి ఓటేయండి

## మేము ఎప్పుడూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## ఏడోదశ ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ పిలుపు

సిమ్లా,మే24:

దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అభివృద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసిన వారు అధికారంలోకి రావడం కల.ని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హిమాచల్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు.కాంగ్రెస్ మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి లబ్ది పొందాలని ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలకు ఇవ్వాలని చూస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో అలాగే చేయాలని ప్రయత్నించడంతో కోల్‌కతా హైకోర్టు దీదీ సర్కారుకు మొట్టికాయలు వేసింది. రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది. వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. రానున్న ఎన్నికల్లో బీజేపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని మోదీ ఓటర్లను కోరారు. ఆరో దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల అధినేతలు ఏడో దశ ఎన్నికలపై దృష్టి పెట్టారు. దేశ వ్యాప్తంగా జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌లో మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన ఇవాళే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 57,11,969 మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి మనీష్ గార్గ్ తెలిపారు. 2019లో 53,30,154 మంది ఉండగా 3,81,815 మంది ఓటర్లు పెరిగారని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అన్ని సీట్లల్లో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



(తలకొండపల్లి మే24/ప్రజా జ్యోతి) తలకొండపల్లి మండల పరిధిచంద్రధాన గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిద్రం చెన్నయ్య తండ్రి నిద్రం సూరయ్య ఇటీవల మరణించారు ఈరోజు ఉదయం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ చెన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జెసి ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ రాములు జంగయ్య గౌడ్,యాదయ్య యాదవ్, మల్లేష్ యాదవ్,శేఖర్ యాదవ్ బాలకృష్ణయ్య, యాదయ్య ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### రామాయణం, రెండవ భాగం నాటక ప్రదర్శనకు

### ఐదువేల రూపాయలు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొడపల్లి మే24/ (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండల పరిధి మాదయిపల్లి గ్రామంలో రామాయణం రెండవ భాగం నాటకం ప్రదర్శించారు. అంతరించి పోతున్న కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 5,000 వేల రూపాయలు ఆర్థిక విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,విజయ్ కుమార్,శేఖర్,బాలస్వామి,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దు

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

– మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



యాచారం, మే 24 (ప్రజాజ్యోతి): అప్పులతో పెట్టుబడులు పెట్టి పంట పండే వరకు పగలు రేయి నిత్యం శ్రమించిన రైతులను ఇబ్బందులు పెట్టకుండా వరి ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేయాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యంతో పాటు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడంతో వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు తమ ధాన్యం విషయంలో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఏమీ లేదన్నారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకునేలా నిర్వాహకులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో నిబంధనలు పేరుతో రైతుల్ని ఇబ్బంది పెట్టవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నరేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ నిలిపివేయు గ్రామాలు

మొయినాబాద్ మే 24 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అంతరయం విద్యుత్ తీగల కి అడ్డుగా ఉన్న చెట్లను నరికి వేయడం కోసం వివిధ గ్రామాలలో యెన్కెపల్లి. హిమాయత్ నగర్. జీవన్ గూడ.మొయినాబాద్. పెద్ద మంగళారం .ముర్తుజగూడ. నజీమ్ నగర్. అమీర్ గూడ. విజయనగర్ కాలనీ. అనగా 25-05-2024 శనివారం నాడు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకి గ్రామాలలో కరెంటు ఉండదు విద్యుత్ అధికారులకు సహకరించాలి.

## మండలంలో నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

యాచారం, మే 24 (ప్రజాజ్యోతి): నేడు మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సందీప్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సందీప్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని 11 కెవి ఫీడర్ పరిధి చౌదర్పల్లి, 11 కెవి ఫీడర్ పరిధి మంతన్ గౌడ్ గ్రామాల్లో కరెంటు సరఫరా ఉండదని పేర్కొన్నారు. విద్యుత్తు మరమ్మతుల విషయంలో తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనుండడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు సరఫరా నిలిచిపోనుందని ఇందుకు గృహ వినియోగదారులు రైతులు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## తొట్టెల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లోని యస్.యం.ఎన్.ఆర్ గార్డెన్స్ లో ఈరోజు మల్లంపేట్ నాయకులు అరుణ్ కుమార్తె తొట్టెల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు.. ఈ సందర్భంగా చిన్నారిని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం. బాలరెడ్డి , నాయకులు హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

### నిత్యం ప్రజలకు అందుబాటులో

## ఉంటూ ప్రజా సమస్యలకు కృషి: శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



### నల్లగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి కల్యాణ

### మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 24(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్, నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ఘనంగా సత్కరించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రసేన గుప్తా, యాదగిరి, నాగిళ్ల శ్రీనివాస్, శ్రీరాములు, యాం సాగర్, సురేష్, నర్సింహారెడ్డి, లక్ష్మణ్, సంజీవరెడ్డి, నరసమ్మ, కావలి శ్రీనివాస్, శంకర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

